# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ. కామ్

సోమవారం
29.12.2025

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(క.ఆర్)







## సభకు కేసీఆర్?

# నేటి నుంచే వార్

- నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు
- సాగునీటి ప్రాజెక్టులపైనే ప్రధాన చర్చ
- పాలమూరు..రంగారెడ్డిపై బీఆర్ఎస్ గరం..గరం
- కేసీఆర్ సభక వస్తే సాగునీటిపై చర్చకు సిద్ధమన్న సీఎం
- తామూ చర్చకు సిద్ధమేనన్న కేటీఆర్,హరీష్
- సభను హుందాగా నడుపుతాం: మంత్రి దుద్దిళ్ల
- సర్కార్ వైఫల్యాన్ని ఎండగడతాం: ఏలేటి

8



నేటి సభలో మొదట డిప్యూటీ స్పీకర్ ఎన్నిక
మరణించిన మాజీ సభ్యులకు సంతాపాలు
అపై జనవరి 2కు వాయిదా..
అనంతరం బీఏసీ భేటీ

సభను హుందాగా నడుపుతాం: మంత్రి శ్రీధర్‌బాబు

## నుమాయిష్‌కు
# సర్వం సిద్ధం



- జనవరి 1 నుంచి నుమాయిష్-2026
- 45రోజుల పాటు ఎగ్జిబిషన్
- ఎగ్జిబిషన్ సజావు నిర్వహణకు ఏర్పాట్లు
- నుమాయిష్ హైదరాబాద్ వైభవం
- ఐటీ, పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్‌బాబు

హైదరాబాద్ నగర ప్రజలు ప్రతి ఏడాది ఎంతో ఉత్సాహంగా ఎదురుచూసే నాంపల్లి ఎగ్జిబిషన్ (నుమాయిష్) 2026 తేదీలు అధికారికంగా ఖరారయ్యాయి. 85వ అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శన-2026కు సంబంధించిన పూర్తి వివరాలను అనౌన్స్ చేశారు.నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శన జనవరి 1, 2026న ప్రారంభమై ఫిబ్రవరి 15, 2026 వరకు మొత్తం 45 రోజుల పాటు కొనసాగనుందని వివరించారు. ప్రారంభోత్సవ వివరాలు.. ఈసారి నుమాయిష్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

16

## 2029 నాటికి
# శ్రీహరికోటలో కొత్త లాంచ్‌ప్యాడ్

**శ్రీహరికోట, డిసెంబర్ 28 :**

భారీ శాటిలైట్స్‌ను రోదసిలోకి పంపేందుకు ఇస్రో శ్రీహరికోట వద్ద నిర్మిస్తున్న మూడవ లాంచ్ ప్యాడ్ 2029నాటికి అందుబాటులోకి రాబోతున్నది. దీని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, నాలుగేండ్లలో ఇది పూర్తిస్థాయిలో సిద్ధమవుతుందని ఇస్రో ఉన్నతాధికారి పద్మకుమార్ తెలిపారు. భవిష్యత్ ప్రయోగాల్లో ఇస్రో సామర్థ్యాన్ని ఈ లాంచ్ ప్యాడ్ మరింత పెంచుతుందని అన్నారు. 12 వేల నుంచి 14వేల కిలోల బరువుండే భారీ శాటిలైట్స్‌ను అంతరిక్షంలోకి పంపే విధంగా మూడవ లాంచ్ ప్యాడ్‌ను ఇస్రో నిర్మిస్తున్నది.



# గంభీర్‌పై నమ్మకముంది

### కోచ్ మార్పు వార్తలు ఊహాగానాలే..
### బీసీసీఐ క్లారిటీ

**ముంబై:** భారత క్రికెట్ జట్టు హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌ను టెస్టుల్లో తొలగించి ఆ బాధ్యతలను దిగ్గజ బ్యాటర్ వీవీఎస్ లక్ష్మణ్‌కు అప్పగిస్తారని వస్తున్న వార్తలపై బీసీసీఐ స్పందించింది. అవన్నీ ఊహాజనితమని, అసలు అలాంటి చర్చే జరుగలేదని బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తెలిపారు. ఇదే విషయమై ఆయన మాట్లాడుతూ.. 'కోచ్ మార్పుపై వస్తున్న వార్తలు అవాస్తవం. అవన్నీ పూర్తిగా ఊహాజనితమైనవి. కొన్ని ప్రముఖ న్యూస్ ఏజెన్సీలు కూడా ఇలాంటివి ప్రచారం చేయడం సరికాదు. అసలు బోర్డులో అలాంటి (కోచ్ మార్పు) చర్చే జరుగలేదు. కొంతమంది వారికి తోచిన విధంగా ఆలోచించి దానిని నిజమని ప్రచారం చేస్తుంటూరు. గంభీర్ కాంట్రాక్టు 2027 ప్రపంచ కప్ వరకూ ఉంది. అతడిపై మాకు పూర్తి



నమ్మకముంది. మేం ఎవరినీ సంప్రదించ చలేదు' అని తెలిపాడు.

# ఉపాధిని నిర్వీర్యం చేసే కుట్ర

## ఉపాధి హామీకి గాంధీ పేరు తొలగింపుపై కాటారంలో కాంగ్రెస్ నిరసన



**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శీను బాబు ఆదేశాల మేరకు కాటారం మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ సేవలను గుర్తించి జాతిపితగా గౌరవిస్తున్నామని తెలిపారు. అలాంటి మహానేత ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సోనియా గాంధీ నాయకత్వంలో, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వంద రోజుల ఉపాధి కల్పించడం, కూలీలకు వేతనాలు చెల్లించడం, చెరువులు, కుంటలు, రహదారుల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఇది గాంధీ ఆశయాలకు విరుద్ధమని, పేదల హక్కులను హరించే చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, మహాత్మా గాంధీ పేరును కొనసాగిస్తూ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా అమలు చేయాలని కాంగ్రెస్‌నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**వాస్తవం: చందుర్తి**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో ఆదివారం చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర సాధనే లక్ష్యంగా, ఏర్పడి ప్రజాస్వామ్యం, సమానత్వం, సామాజిక న్యాయం అనే విలువలతో 141 సంవత్సరాలుగా దేశానికి సేవలందిస్తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమం నుండి సంక్షేమం వరకు దేశ ప్రగతిలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి ఆ నిర్వచనీ యం అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్ర మంలో చందుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, మాజీ జెడ్పిటి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గొట్టె ప్రభాకర్, ముస్కు ముకుంద రెడ్డి, నాయకులు సంటి యేసుదాసు, నాగల శంకర్, మర్రి కృష్ణ, పులి నరేష్, ఈసారి శ్రీనివాస్, న్యాత నవీన్, నేతికుంట జలపతి , మల్లారపు రాజయ్య, బాలు, మధు, కిషన్ , తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

### కాటారం మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడిగా

## అజ్మీరా కిషన్ నాయక్ ఎన్నిక



**వాస్తవం:కాటారం**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షుడిగా శంకరంపల్లి గ్రామ సర్పంచ్ అజ్మీరా కిషన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు, అలాగే కాటారం మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కిషన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధి, గ్రామాల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తామని ఆయన తెలిపారు.

## అయ్యగారి చెరువు సమీపంలో రెండు ట్రాన్స్ఫార్మర్లు చోరీ

**వాస్తవం : మంథని**

మంథని మండల కేంద్రం శివారులోని అయ్యగారి చెరువు కట్ట సమీపంలో రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాన్స్ఫా ర్మర్లలోని కాపర్ వైర్ చోరీకి గురైనట్లు అక్కడి రైతులు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్లు చోరీకి గురైనట్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి పరి శీలించారు. చోరీకి గురైన ట్రాన్స్ఫార్మర్ల గురించి మంథని పోలీస్ స్టే షన్లో ఫిర్యాదు చేసినట్లు విద్యుత్ శాఖ సిబ్బంది తెలిపారు.



## అనారోగ్యంతో సింగిల్ విండో మాజీ ముఖ్య కార్యాచరణ అధికారి మృతి

**వాస్తవం: చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం మాజీ ముఖ్య కార్యాచరణ అధికారి ఎగుమామిడి గంగారెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతి చెం దాడు. మండలంలోని మర్రిగడ్డ గ్రామానికి చెందిన ఎగుమా మిడి గంగారెడ్డి సుదీర్ఘకాలంగా సీఈవోగా పనిచేశారు. అవి నీతి ఆరోపణలతో సస్పెన్షన్‌కు గురై కేసులకు గురయ్యాడు. అనారోగ్యంతో గంగారెడ్డి మృతి చెందడంతో కుటుంబీకులు దిగ్భ్రాంతి గురయ్యారు. గంగారెడ్డి మృతికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంతాపం ప్రకటిం చా రు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సింగిల్ విండో అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి చేరికలు

**వాస్తవం : వేములవాడ**



భారతీయ జనతా పార్టీ వేములవాడ రూరల్ మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో చెక్కపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచ్‌గా పోటీ చేసిన గీస ఎల్లయ్య యాదవ్ బిఆర్ఎస్ పార్టీ విడిచి బిజెపి పార్టీలో ఆదివారం చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, రూరల్ మండలం ఇంఛార్జులు బండ మల్లేశం, గోపు బాలరాజు హాజరై ఎల్లయ్యకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎదురుగట్ల సర్పంచ్ కటారి సంధ్య- తిరుపతి అచ్చన్నపేట ఉపసర్పంచ్ దానే తిరుపతి, చెక్కపల్లి ప్రధాన కార్యదర్శి తోట శేఖర్, వనపర్తి పరుశురాం , ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య, చెక్కపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు చొప్పరి కరుణాకర్, కొండవీణ ప్రశాంత్, సీనియర్ నాయకులు మల్యాల రాజు గౌడ్, అడ్డిక సంతోష్ రెడ్డి, సంటి మహేష్, మోగులోజి సత్యం, అన్నం నర్సయ్య, రేగుల శ్రీకాంత్ పాల్గొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను
వాస్తవం




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం డెయిలీ.ఇన్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా


## సీపీఐ కంచు కోటలో

# కాంగ్రెస్‌కు వైభవం

**వాస్తవం : చిగురుమామిడి:**



అవి ఏ ఎన్నికలైనా కానీ చిగురుమామిడి మండలంలో సీపీఐ హవా నే,అందుకే సీపీఐ కంచు కోటగా ఎనలేని గుర్తింపు పొందుకుంది చిగురు మామిడి మండలం. ఇందుర్తి అసెంబ్లీ నియోజక వర్గం చిగురుమా మిడి మండలంలోని గ్రామమే ఇందుర్తి. ఇందుర్తి అసెంబ్లీ నియోజక వర్గం 1972లో ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్‌లో ఏర్పడింది.అప్పటి నుండి 1978, 1985, 1989, 1994,2004లలో జరిగిన ఇందుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ హవానే ఉంది. 1983లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీకాంతరావు బొప్ప రాజు, 199 9లో బొమ్మ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ ఇక్కడ కాస్త నడిపించారు. తరువాత నియోజకవర్గాల పునర్విభజనతో హుస్నాబాద్ నియోజకవర్గం 2009లో ఏర్పాటు జరిగింది, ఆ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గెలి చినా సీపీఐ గ్రాఫ్ తగ్గలేదు.ఇక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం తో కంచుకోటలో టిఆర్ఎస్ పార్టీ పాగా వేసి బలంగా పాతుకుపోయిం ది.2014,2018 ఎన్నికల్లో మాజీ ఎంఎల్ఏ సతీష్ కుమార్ వరుసగా రెండుసార్లు గెలవడంతో చిగురుమామిడిలో కాంగ్రెస్ పనైపోయిందని,ఇక ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకుడు లేడనుకున్న సమయంలో చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ పగ్గాలు కంది తిరుపతి రెడ్డి పట్టుకుని మం డలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తను కలుస్తూ పార్టీ వైభవానికి పునాది వేశాడు. పార్టీలో వైరుధ్యాలు లేకుండా ప్రతి నాయకుడిని సమన్వయ పరుస్తూ కంచు కోటలో కాంగ్రెస్ బలపడటానికి కృషి చేశారు. గతంలో కాంగ్రెస్ కార్యకర్తగా సుందరగిరి గ్రామ వార్డు మెంబర్‌గా, చారిత్రక ప్రసిద్ధి గాంచిన సుందరగిరి వెంకటేశ్వర ఆలయ చైర్మన్‌గా,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుగా పార్టీలో క్రియాశీలకంగా కంది తిరుపతి రెడ్డి దాదాపు ముప్పై ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న నాయకుడుగా అందరి మన్నలను పొందాడు.తిరుపతి రెడ్డి పనితీరుతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదంతో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి గత 2024వ సంవత్సరం అక్టోబర్ నెలలో నియమించబడ్డాడు.

### అక్రమ అరెస్ట్లల్లో ధైర్యాన్నిచ్చిన నాయకుడు

కేసీఆర్ పాలనలో చిగురుమామిడి మండలంలో ఎంఎల్ఏ కానీ,ఏ మంత్రి అయినా పర్యటించినా కాంగ్రెస్ మండల నాయకుల ముందస్తు అరెస్టులతో కార్యకర్తలలో గుబులు పుట్టించినా మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి కార్యకర్తల్లో ధైర్యం నింపాడు.అక్రమ అరెస్టులు చేసినా కేసీఆర్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ పోరాటం సాగిస్తూ పోరాట ఉత్సాహాన్ని నింపారు.



### చిగురుమామిడి మండలం కీలక పాత్ర...

2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపుకు చిగురుమామిడి మండలంలో నుండి అత్యధిక మెజారిటీ ఓట్లు వచ్చాయంటే కంది తిరుపతి రెడ్డి గ్రామాల్లో ప్రతీ నాయకుడిని కలిసి కొత్త పాత అనే తేడా లేకుండా అందరిని సమన్వయ పరుస్తూ పరిస్థితులను చక్కబెడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలోని ముఖ్య నాయకుల చేరికలలో ప్రధాన పాత్ర పోషించి కాంగ్రెస్ బలం పెంచారు. దీంతో హుస్నాబాద్ ఎంఎల్ఏగా పొన్నం గెలుపులో చిగురుమామిడి కీలకంగా మారింది.

### సంక్షేమ పథకాల అమలుతో కాంగ్రెస్‌కు మరింత వైభవం..



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు,ప్రతి సంక్షేమ పథకం అర్హులైన లబ్ధిదారులకు అందేలా మండల అధికారులతో పాటు గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సహకారంతో కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదలకు ప్రతి సంక్షేమ పథకం అందేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెసుపై ప్రజలకు మరింత నమ్మకాన్ని కూడబెట్టటంతో స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ గ్రామ పంచాయతీ సర్పంచులు గెలిచి కాంగ్రెస్ బలం మరోసారి నిరూపించడంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి కృషి పనితీరు ప్రాధాన్యత సంతరించుకుంది.

# ముస్త్యాల నూతన సర్పంచ్‌కు ఘనంగా సన్మానం

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ సుంకరి మహేష్, మరియు ఉప సర్పంచ్ బాసినేని వినోద సత్యనారాయణను వారి మిత్రమండలి శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నన్ను ఆదరించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముస్త్యాల గ్రామానికి ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు. నేను చెప్పిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి మిత్రులు షేక్ జమీల్ హుస్సేన్, కొండ్ర అంజయ్య, కాపుర బోయిన సతీష్, షేక్ గౌస్ పాషా, షేక్ యాకుబ్, షేక్ ఇంతి యాజ్, షేక్ తాజుద్దీన్ బాబా, గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బేరపున్నం చందర్, సుందిల్ల రాజు, బొడ్డుపెల్లి రవి, సిద్ద శేఖర్, సుందిల్ల సతీష్ పాల్గొన్నారు.

# మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**వాస్తవం:మంథని**

మంథని మండలం మల్లేపల్లి గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి ఆదివారం నూతన సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పాలభిషేకం చేశారు. మల్లేపల్లి నుండి కన్నాల వరకు లింక్ రోడ్ నిర్మాణానికి రూ 1.82 కోట్లు నిధులు మంజూరు చేసినందుకు శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి గ్రామ సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణతో పాటు ఉప సర్పంచ్ ఎరుకల రాయమల్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమసురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎరుకల శశికళమధు, గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కుల రాజిరెడ్డి, తాళ్లపెల్లి సత్యనారాయణ, తాళ్లపెల్లి మొగిలి, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రవి సుమన్‌కు ఘనంగా సన్మానం

**వాస్తవం :గోదావరిఖని ఆర్సీ**



పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం మార్కండేయ కాలనీలోని తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థానిక రేడియం శ్రీనివాస్ సుపుత్రుడు రవి సుమన్ ఇటీవల పాండిచ్చేరిలోని సెంట్రల్ యూనివర్సిటీలో మాస్ మీడియా అండ్ కమ్యూనికేషన్ లో జాయిన్ అయిన కొద్ది మాసాలలోనే కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛభారత్ షార్ట్ ఫిలిం కాంటెస్ట్లో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించి తీసిన లఘు చిత్రానికి అవార్డు రావడం అట్టి అవార్డు పాండిచ్చేరి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందుకోవడం గోదావరిఖని ప్రజలందరికీ గౌరవంగా ఉంది. అలాగే కళాకారుల అందరికీ కూడా ఎంతో ఆదర్శనీయంగా ఉందని ఈ సందర్భంగా పాల్గొన్న పుర ప్రముఖులు కళాకారులు ప్రొడ్యూసర్లు రవి సుమన్‌ని కొనియాడుతూ అభినందనలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి పెద్దపల్లి శాఖ అధ్యక్షులు కొమ్ము కుమార్ యాదవ్, కళాతోరణం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ అమేజింగ్ స్టార్ అశోక్ వేముల, సీనియర్ కళాకారులు దామెర శంకర్ , గాంధీ గిరి వార్తల చైర్మన్ దయానంద్ గాంధీ, కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్, డైరెక్టర్లు గొట్టె మహేష్, నగునూరి విజయ్, సంపత్ ఊదరి, బిఎన్ క్రియేషన్ అధినేత బడికెల గణేష్, కళాకారిణి జక్కిని శ్రీలత, మేకల శ్రీకాంత్, డాక్టర్ జెవి రాజు న్యూ ఇండియా పార్టీ, సీని యర్ కళాకారులు వాసు, కుమార్, లక్ష్మణ్, అంజన్న, దామెర రాజేష్, రేడియం శ్రీనివాస్, శంకర్, ఉపాధ్యా యులు సతీష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల ప్రవేశాలకు

# దరఖాస్తులు ఆహ్వానం

**వాస్తవం:కాటారం**



కాటారం మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు ఎస్సీ గురుకుల సొసైటీ సెక్రటరీ కృష్ణ ఆదిత్య ప్రకట న ఆధారంగా, స్థానిక గిరిజన గురుకుల బాలికలు,బాలుర కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎన్. నాగలక్ష్మి, ఎ. మాధవి ఒక ప్ర కటన విడుదల చేశారు. ఈ నెల 11 నుంచి వచ్చే ఏడాది జనవరి 21 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని, దరఖాస్తు ఫీజు రూ. 100గా నిర్ణయించినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష 2026 ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు.

# మట్టి లారీలను అడ్డుకున్న బెజ్జాల గ్రామస్తులు



**వాస్తవం : జైపూర్**

జైపూర్ మండలం బెజ్జాలలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్ట్ వల్ల స్థానిక రహదారి ధ్వంసం అయినదని గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. ఆదివారం స్థానిక రహదారిలో హైవే రోడ్డు నిర్మాణ పనుల కోసం వెళ్లే మట్టి లారీలను అడ్డుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం అధిక లోడు వేసుకొని మితిమీరిన వేగంతో మట్టి లారీలతో స్థానిక రోడ్డును పూర్తిగా ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి ఉన్న ఏకైక మార్గం చెడిపోవడంతో ఆటోలు, ఇతర వాహనాలు, అత్యవసర సమయంలో అంబులెన్స్ వంటి వాటికి పూర్తి అంతరాయం ఏర్పడి ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి పనులను గత రెండేళ్ల నుండి ప్రారంభించినప్పటికీ ఏ ఒక్కరోజు దుమ్ము నివారణ చర్యలు చేపట్టలేదని ఆగ్రహించారు. రహదారి వెంబడి రోడ్డుకు ఇరువైపున గల వరి ,పత్తి ,కంది పంట భూముల రైతులకు దుమ్ము, ధూళి ప్రభావంతో తీవ్ర పంట నష్టం వాటిల్లుతుందన్నారు. అంతేకాకుండా స్థానిక ఎస్సీ కాలనీవాసులు శ్వాసకోశ వ్యాధులు సోకి అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. స్థానిక రోడ్డును బాగు చేసి హైవే పనుల కోసం ప్రత్యామ్నాయ రహ దారి ఏర్పాటు చేసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక మండల అధికారి చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పరుగు పోటీల్లో

## బంగారు పతకాలు పొందిన కాంటేవాడ రాధ



**వాస్తవం:రామగిరి :** మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం,కరీంనగర్ నందు నిర్వహించిన 12వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలలో 50 మహిళ విభాగం 200మీటర్లు,400 మీటర్ల పరుగు పోటీలో పెద్దపల్లి జిల్లా నుండి పాల్గొన్న జీడీకే 8వ కాలనీకి చెందిన కాంటేవాడ రాధ మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు. సింగరేణి ఆర్జీ3 ఓసీ 1 గని ఉద్యోగి కాంటేవాడ బుగ్గాజీ భార్య రాధ గత 3 సంవత్సరాలుగా అథ్లెటిక్ గా రాణిస్తున్నారు. ఈ ఈవెంట్లో మొదటి స్థానంలో నిలిచిన రాధకు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గజవెల్లి పురుషోత్తం,కల్లెం మహేందర్ రెడ్డి అభినందనలు తెలుపుతూ జనవరి 30 నుండి రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్లోని పటేల్ స్టేడియంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై పాల్గొంటుందని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రాధకు బంగారు పతకాలు,ప్రశంసపత్రాలను తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి,కోశాధికారి ఆర్.ప్రభుకుమార్,డి.లక్ష్మీ సమక్షంలో మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్ చాట్ల అందజేశారు. ఒక గృహిణిగా ఉంటూ,జాతీయస్థాయి అథ్లెటిక్‌గా రాణిస్తున్నందుకు,ఆమెను ప్రోత్సహించి,మంచి తర్ఫీదునిచ్చే తన గురువుగా ఉన్న తన భర్త బుగ్గాజీలకు పలువురు అభినందనలు తెలిపారు.

# ‘తోడే’స్తున్నారు.. దోచేస్తున్నారు

**అసైన్డ్ భూములే ఆదాయ వనరులు**

**ఇబ్రహీంపేట్ శివారు తండా నుండి భారీగా మొరం అక్రమ రవాణా**

**వారికి కలిసొస్తున్న సెలవు దినాలు**

**ఇటు ఇసుక..ఆటు మొరం**

**ఖాళీ అవుతున్న గుట్టలు**

**అసైన్మెంట్ భూముల్లో తవ్వకాలు**

**అక్రమంగా తరలింపులు**

**అధికారులు పట్టించుకోరు**

**సమాచారం ఇచ్చిన పట్టుకోరు**

**అక్రమంగా తరలించే మొరం వెంచర్లకు**

**పట్టింపు లేని పోలీస్,రెవెన్యూ భూగర్భ గనుల శాఖలు**

**వాల్టా చట్టానికి తూట్లు**

**వాస్తవం : బాన్సువాడ**

శివారు ప్రాంతాల్లోని అసైన్డ్ భూములపై మొరం దొంగలు తెగబడ్డారు. జెసిబిల సహాయంతో భారీగా తోడేస్తున్నారు. ట్రాక్టర్లు,టిప్పర్లలో లోడ్ చేసి దోచేస్తున్నారు. వీరి చర్యకు గుట్టలు గుటకాయ స్వాహా అవుతున్నాయి. ప్రభుత్వ సెలవు దినాలు వీరి వ్యాపకానికి అనుకూలంగా మారుతున్నాయి. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా దోచేస్తున్న మొరం వీరికి కాసుల సిరులను కురిపిస్తున్నాయి. దర్జాగా దోచేస్తున్న ఈ దొంగలను పట్టుకునేందుకు అధికారులు ముందడుగు వేయడం లేదు. అనుమతి లేకుండా సెలవు దినాల్లో మొరం తరలించడం చట్టరీత్యా నేరమైనప్పటికీ, అట్టి చట్టాలు వీరికి చుట్టాలుగా మారుతున్నాయి. ప్రత్యేక దృష్టి పెట్టె పోలీస్, రెవెన్యూ, మైన్స్ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

**తాజాగా..ఆదివారం నాడు..**

బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని శివారు తండా ప్రాంతంలో అసైన్మెంట్ భూముల్లో నుండి అక్రమంగా మొరంను తరలిస్తున్నారు. ప్రభుత్వ శాఖల అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఈ దందా కొనసాగుతోంది. అసైన్మెంట్ భూముల్లో నుండి తీస్తున్న మొరంను అక్కడక్కడ ఏర్పాటు చేసిన వెంచర్లకు తరలిస్తున్నారు. మొరం ఎక్కడికి పోతుంది అన్న విషయాన్ని వాకబు చేయగా సదరు వాహన యజమానులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు చేరవేస్తున్నట్టు చెప్పారు. కానీ ఎక్కడ కూడా ఇందిరమ్మ ఇళ్లకు మొరం పోసినట్టు ఆనవాలు లేవు. మొరం తోడేస్తున్న సమయంలో మీడియా అక్కడికి వెళ్లి సంబంధిత అధికారులకు సమాచారం అందించే ప్రయత్నం చేసిన ఫలించలేకపోయింది. బాన్సువాడ పట్టణంలో అక్కడక్కడ వెంచర్లో ఆ మొరంను డంపు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. మురాన్ని డంపు చేస్తున్న ప్రాంతంలో అక్కడ ఎలాంటి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు చేపట్టకపోవడం, అధికారులు చెప్పినట్టుగా అక్కడ మొరమును డంపు చేసే ఆదేశాలు మాత్రం ఎక్కడ కనిపించట్లేదు.

**అర్ధరాత్రి వేళలో అక్రమ ఇసుక రవాణా**

అర్ధరాత్రి వేళలో ఇటు ఇసుక దందా.. బాన్సువాడ నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది. బీర్కూర్ మీదుగా కిష్టాపూర్ దామరంచ కొల్లూరు నుండి ప్రతిరోజు ఇసుక తరలిపోతుంది. చిట్టి ఇసుకను కూడా ఇందిరమ్మ ఇళ్లకే సరఫరా చేస్తున్నట్లు సాకుతో ప్రైవేటు నిర్మాణాల వద్ద డంపు చేస్తున్నారు. అధికారుల పట్టింపు లేని తనం కారణంగా ఇటు ఇసుక అటు మొరం తరలిపోతుంది. ఇటు ఇసుక తోడేళ్లు.. అటు మొరం అక్రమార్కులు అధికారుల అండను చూసుకొని దండిగా దోచేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం బాన్సువాడ మండలం కొల్లూరు సమీపంలో అసైన్మెంట్ భూమిని చదును చేసే విషయంలో అక్కడున్న మొరాన్ని తరలించే ప్రయత్నం చేశారు. ఇట్టి వార్త పత్రికల్లో రావడంతో పోలీస్ అధికారులు స్పందించి కొల్లూరు ప్రధాన రహదారిపై టిప్పర్లను స్వాధీనపరుచుకున్నాను. ఎలాంటి అనుమతులు లేకుండా అసైన్మెంట్ భూముల నుండి మోరాన్ని తరలించడం చట్టవిరుద్ధం. ప్రభుత్వానికి సంబంధించిన అసైన్మెంట్ భూముల్లో మొరం తీయాలంటే రెవెన్యూ అధికారుల అనుమతి అవసరం. అట్టి మొరాన్ని ప్రభుత్వ అవసరాలకు మాత్రమే వాడాల్సిన అవసరం ఉంటుంది. కానీ, కొందరు అధికారుల పలుకుబడిని వినియోగించుకొని ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు మొరంను తరలిస్తున్నట్లు చెబుతూ, ప్రైవేటు నిర్మాణాలకు సంబంధించి మొరంను డంపు చేస్తున్నట్లు తెలిసింది.




**వాల్టా చట్టానికి తూట్లు...**

అధికార బలం ఉంటే చాలు.. వాల్టా చట్టం వారికి చుట్టమవు తుంది. ఒకవైపు కొండలు, మరొకవైపు మంజీరా నదిని ఇసుక కోసం కొల్లగొడుతుంటే ,సంబంధిత శాఖ అధికారులు ముడుపుల మాయలో పడుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సెలవు దినాలు వచ్చాయంటే ముందుగానే కొంతమంది అధికారులు ,అక్రమ మొరం దందాచేసే మాఫియాకు, అక్రమంగా ఇసుక దందా చేసే మాఫియాకు గ్రీన్ సిగ్నల్ అందిస్తారన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. తమకు నచ్చిన చోట తొవ్వుకోండి.. అదే ప్రభుత్వ భూమైన సొంత భూమి అయినా సరే.. మేమేం పట్టించుకోము.. అనే అధికారుల ధోరణి ఇటు ఇసుక అటు మొరం అక్రమార్కులు కాజేయడానికి అవకాశం ఏర్ప డుతుందని విమ ర్శలు ఉన్నాయి.

**శివారు ప్రాంతాల్లోని అసైన్డ్ భూములపై మొరం దొంగలు తెగబడ్డారు. జెసిబిల సహాయంతో భారీగా తోడే స్తున్నారు. ట్రాక్టర్లు,టిప్పర్లలో లోడ్ చేసి దోచేస్తున్నారు. వీరి చర్యకు గు ట్టలు గుటకాయ స్వాహా అవుతున్నాయి. ప్రభుత్వ సెలవు దినాలు వీరి వ్యాపకానికి అనుకూలంగా మారుతున్నాయి.**

**మేం సేలువులో ఉన్నాం..**

అధికారులు తాము సెలవులో ఉన్నామని చెప్పి, ఈ అక్రమ దందాలకు రెవెన్యూ శాఖ, భూగర్భ శాఖ ప్రత్యక్షంగా సహకరిస్తు న్నట్లు సంఘటనలు చూస్తే తెలుస్తుంది. ఇప్ప టికే మంజీరా నదిని ఇసుక కోసం, ఇసుక దొంగలు నదిలో పడి ఇసుక కొల్లగొడుతు న్నారు. అక్రమ ఇసుక దందా అరికట్టడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక కమిటీ ఎటు పోయిందో తెలియదు. ఆదివారం సెలవు దినం కావడంతో, ఇంకేముంది మొరం మాఫియా ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పుకొని. బాన్సువాడ మండ లం ఇబ్రహీంపేట్ శివారు తండా ప్రాంతం నుండి మొరం తరలిస్తున్న దృశ్యాలను మీడియా తన కెమెరాలో బంధించింది. ఒక్కొక్క టిప్పర్ కు నాలుగు వేల నుంచి, 5000 రూపాయల వరకు దండుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రకృతి వనరులను కొల్లగొడుతున్న మొరం తోడేళ్లపై సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే తప్ప వాల్టా చట్టం పరిరక్షణలో ఉండదు.



# గ్రామాలను 'డిజిటల్ విలేజ్'లుగా తీర్చిదిద్దండి

**ప్రజాస్వామ్యంలో గ్రామాలు బలంగా ఉంటేనే... రాష్ట్రాలు, దేశం అభివృద్ధి**

**ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా బాధ్యతతో పని చేయండి**

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సర్పంచుల సన్మానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

**వాస్తవం : హైదరాబాద్**

ప్రజల ముంగిటకు పౌర సేవలను చేర్చేలా గ్రామాలను "డిజిటల్ విలేజ్"లుగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని సర్పంచులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. టెక్నాలజీని అందిపుచ్చుకునే ప్రక్రియలో గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. గ్రామీణులకు మేలు చేయాలనే గొప్ప సంకల్పంతో యూపీఏ హయాంలో ప్రారంభమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఆదివారం శంషాబాద్ లోని కేఎల్ సీసీ ఫంక్షన్ హాల్‌లో ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో "గ్రామం" అనేది పునాది వంటిదని, అది బలంగా ఉంటేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో పయనిస్తాయన్నారు. పదవీ కాలం పూర్తయ్యేలోపు, "మా సర్పంచ్ మా గ్రామాన్ని పూర్తిగా మార్చేశాడు" అని ప్రజలు చెప్పుకునేలా పని చేయాలని సర్పంచులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు అందేలా పారదర్శకంగా కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. గ్రామ స్వరాజ్యానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో గ్రామ పంచాయతీలకు దండిగా నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కొత్త సర్పంచులపై బృహత్తర బాధ్యత ఉందని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక వారధిలా పని చేయాలన్నారు. గెలిచామనే గర్వంతో కాకుండా గ్రామాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల ఏర్పాటు లాంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అందరి భాగస్వామ్యంతో ఈ అయిదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాక ఎంతో మంది సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వాటిని దశల వారీగా క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని స్పష్టం చేశారు. దశల వారీగా సర్పంచులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. హుందాగా శాసనసభ సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని దీటుగా తిప్పికొడతామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, గారు, రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి, వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.







## సిత్యా తండా సర్పంచ్‌కి ఘన సన్మానం



**వాస్తవం, మాడుగులపల్లి, డిసెంబర్ 28**

మండలంలోని సీత్యా తండా గ్రామ సర్పంచ్ ఉమారాణి వెంకన్నకు ఆదివారం గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమారాణి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని గ్రామ ప్రజల సమక్షంలో తెలియజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, పిఎసిఎస్ వేమనపల్లి మాజీ చైర్మన్ చేరిపోతుల రాములు గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, మాజీ సర్పంచ్ సుధాకర్, వేములపల్లి సర్పంచ్ పుట్టల సందీప్, తోపుచర్ల సర్పంచ్ నన్నే బోయిన పార్వతి చంటి పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు ఘన సన్మానం



**వాస్తవం : మాడుగులపల్లి:**

మాడ్గులపల్లి మండలంలోని బొమ్మకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్ దంపతులను ఆదివారం బంధుమిత్రులు వారికి తన స్వగృహంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి రామ్ కుమార్ శ్రీనివాస్ కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చదివితేనే అభివృద్ధి సాధ్యం

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ పాఠశాలను , కళాశాల భవనాలను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**వాస్తవం : మాడుగులపల్లి:**

బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. చదివితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు.ఆదివారం మంత్రి నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను ప్రారంభించారు. అంతేకాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మాయిలు పట్టుపట్టి చదివి పైకి రావాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినిని విశాఖపట్నంకు ఫ్లైట్ ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవత్సరం ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్ని తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కె జి బి వి పాఠశాల అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే సహకారాన్ని అందిస్తానన్నారు .అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకోవాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా, వాటిని సాధించుకోవాలన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి చదువు చెప్పాలని అన్నారు .నల్గొండ



జిల్లా కేంద్రంలో బొట్టుగూడా ప్రాథమిక పాఠశాలను ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాల తో నిర్మాణం చేపటడం జరిగిందని, సంక్రాంతి లోపు రాష్ట్ర ముఖ్యమంత్రి చేత దానిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, అందువల్ల ప్రజలు ప్రైవేటు పాఠశాలల వైపు ఆలోచించవద్దని తెలిపారు.నల్గొండ జిల్లా కేంద్రంలో 200 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పురోగతిలో ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా 20 000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. కెజిబివి పాఠశాలకు డ్యూ యల్ డెస్క్ లు కావాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కోరిన మీదట మంత్రి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన ఫర్నిచర్ ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14 కోట్ల రూపాయలతో తహసిల్దార్, ఎంఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఏ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖపట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు. మాడుగుల పల్లి కె జి బి వి కి కొత్త బిల్డింగు రావడం వల్ల అన్ని సౌకర్యాలు సమకూరుతాయని, అందువల్ల బాగా చదువుకొని సమాజంలో ఉన్నత స్థానాలు పొందాలని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , మాడుగులపల్లి సర్పంచ్ నరేష్ ,తదితరులు మాట్లాడారు. ముందుగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునీత పాఠశాల రిపోర్టు చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో, ఎం ఈ ఓ పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి రెండు లక్షల రూపాయల సాయం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**వాస్తవం:మాడుగులపల్లి:**

మాడుగులపల్లి మండల కేంద్రానికి చెందిన కొండ నాగ రాజు (బన్నీ) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసు కున్న రాష్ట్ర రోడ్డ భవనాల సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మృతుడు నాగరాజు ఇం టికి వెళ్లి అతని భార్య పిల్లల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో మీ పిల్లలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తాను మీరు అధైర్యపడవద్దు అని ధైర్యం చెప్పారు. కొండ రేణుకకు 2,00,000 రెండు లక్షల) ఆర్థిక సహాయం చేశారు. ఎప్పుడైనా ఏ సహాయం కావాలన్నా స్థానిక నాయకులు చెబితే వెంటనే స్పందిస్తారని అభయం ఇచ్చారు. వారి వెంట పాశం రామ్రెడ్డి, మాడు



గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం వేణు గోపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, పుల్లెంల సైదులు, స్థానిక సర్పంచ్ ఆరూరి నరేష్ ,జాక్ రమేష్, ఎరుకలి వెంకన్న, వడ్డే సైదిరెడ్డి,జానయ్య,ప్రభాకర్ రెడ్డి పాల్గొ న్నారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన
వాస్తవం డిజిటల్ పత్రిక
ఆర్ఎన్ఐ అనుమతులున్న
జనోదయ ప్రింట్ పత్రికలకు
రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి
ఆహ్వానం
8074124190
9618616110

జనోదయ
మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy
వాస్తవం
రేవంత్‌కు వేమూరి డప్పు

## సభకు కేసీఆర్?

# నేటి నుంచే వార్

- నేటి నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు
- సాగునీటి ప్రాజెక్టులపైనే ప్రధాన చర్చ
- పాలమూరు..రంగారెడ్డిపై బీఆర్ఎస్ గరం..గరం
- కేసీఆర్ సభకు వస్తే సాగునీటిపై చర్చకు సిద్ధమన్న సీఎం
- తామూ చర్చకు సిద్ధమేనన్న కేటీఆర్,హరీష్
- సభను హుందాగా నడుపుతాం: మంత్రి దుద్దిళ్ల
- సర్కార్ వైఫల్యాన్ని ఎండగడతాం: ఏలేటి

**తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమా వేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో సాగునీళ్ల అంశంపై వాడివేడిగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ అంశంపై కొద్దిరోజులుగా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యు ద్ధం జరుగుతోంది. ఈ క్రమంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాం తాల్లో నీటి కేటాయింపులు, ప్రాజె క్టులు తదితర అంశాలపై సభలో కూడా చర్చ జరగనుంది. ఇందు కోసం ప్రభుత్వం అన్ని వివరాలను సిద్ధం చేస్తోంది. ప్రధానంగా పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై కీలక చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుపై సభలో ప్రభుత్వం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వ నున్నట్టు సమాచారం.**



- నేటి సభలో మొదట డిప్యూటీ స్పీకర్ ఎన్నిక
- మరణించిన మాజీ సభ్యులకు సంతాపాలు
- ఆపై జనవరి 2కు వాయిదా..
- అనంతరం బీఏసీ భేటీ





**సభను హుందాగా నడుపుతాం: మంత్రి శ్రీధర్‌బాబు**

**హైదరాబాద్, డిసెంబరు 28 :** తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమా వేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో సాగునీళ్ల అంశంపై వాడివేడిగా చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ అంశంపై కొద్దిరోజులుగా అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యు ద్ధం జరుగుతోంది. ఈ క్రమంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాం తాల్లో నీటి కేటాయింపులు, ప్రాజె క్టులు తదితర అంశాలపై సభలో కూడా చర్చ జరగనుంది. ఇందు కోసం ప్రభుత్వం అన్ని వివరాలను సిద్ధం చేస్తోంది. ప్రధానంగా పాల మూరు- రంగారెడ్డి ప్రాజెక్టుపై కీలక చర్చ జరిగే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టుపై సభలో ప్రభుత్వం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వ నున్నట్టు సమాచారం. ఒకరోజు మొత్తం ఈ అంశంపై చర్చకే కేటా యించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ చాలాకాలం తర్వాత సభకు వచ్చే అవకాశం ఉండటంతో సాగునీటి అంశాన్ని లోతుగా చర్చించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించిన విష యం తెలిసిందే. 'అధికార పార్టీ తోలు తీస్తాం. సాగునీటి విషయం లో నిజాలు నిగ్గు తేలుస్తాం' అంటూ బచావత్ ట్రిబ్యునల్ అంశాన్ని లేవనె త్తారు. కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కూడా అంతే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే నీళ్ల కేటాయింపులపై అన్ని విష యాలు చర్చిద్దామని సవాల్ విసిరా రు. దీంతో సమావేశాల్లో కూడా వాడివేడి చర్చ తప్పదని భావిస్తున్నా రు. సోమవారం ఉదయం శాసన సభ ప్రారంభం కాగానే మొదట డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు. ఆ వెంటనే పలు బిల్లులను ప్రభు త్వం సభలో ప్రవేశపెట్టనుంది. ఇటీవల ప్రభుత్వం జారీచేసిన పలు ఆర్డినెన్స్‌లకు సంబంధించిన బిల్లును సభ ముందు ఉంచనున్నారు. తెలం గాణ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (అమెండ్ మెంట్) బిల్లు-2025తో పాటు తెలంగాణ మునిసిపాలిటీస్ చట్ట సవరణ బిల్లు, గ్రేటర్ హైద రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్ట సవరణకు సంబంధించిన రెం డు బిల్లులను సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశపెడతారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్, వేతన నిబంధనలకు సంబంధించిన రెండు బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెడతారు. పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లు తోపాటు ఎంపీపీ, జడ్‌పీపీలకు సంబంధించి ఇటీవల ప్రచురించిన గెజిట్‌ను ఆ శాఖ మంత్రి సీతక్క సభ ముందు ఉంచుతారు. తెలంగా ణ హార్టికల్చర్ డెవల్‌పమెంట్ కా ర్పొరేషన్‌కు సంబంధించిన 2022-23, 2023-24 ఆర్థిక సంవత్స రాల ఆడిట్ నివేదికలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సభకు సమర్పిస్తారు. ఆ తర్వాత ఇటీవల మరణించిన ఇద్దరు ఎమ్మె ల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు అసెం బ్లీ, మండలిలో సంతాపం ప్రకటి స్తారు. అనంతరం జీరో అవర్ చేపడుతారు. ఆ తర్వాత సభలను వచ్చే ఏడాది జనవరి 2వ తేదీకి వాయిదా వేస్తారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ అధ్యక్షతన బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశం జరగనుంది. సభలను ఎన్ని రోజులు నిర్వహించాలనే అంశాన్ని ఈ సమావేశంలో ఖరారు చేస్తారు.

**సభను హుందాగా నడుపుతాం : శ్రీధర్‌బాబు**

శాసనసభ శీతాకాల సమావేశాలను హుందాగా నడుపుతామని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పెద్దాయన సభకు వస్తే ఆయన గౌరవానికి ఎక్కడా భంగం కలిగించ బోమని కేసీఆర్‌ను ఉద్దేశించి అ న్నారు. రాష్ట్రాభివృద్ధికి కేసీఆర్ అనుభవం అవసరమని.. సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తామని తెలిపారు.

**చర్చకు మేం సిద్ధం: కేటీఆర్**

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సహా సాగునీటి అంశంపై సభలో చర్చకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పాలమూరును సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ వలసల జిల్లాగా మార్చారని ఆదివారం ఆయన ఆరో పించారు. పాలమూరుకు నీళ్ల కో సం పోరాటానికి కేసీఆర్ సిద్ధమని తెలిపారు. కేసీఆర్ హయాంలో పాలమూరు ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే ఆ ప్రాజెక్టు టెండర్లను రద్దు చేసిందని ధ్వజమె త్తారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు 45 టీఎంసీల జలాలు చాలు అని మంత్రి ఉత్తమ్‌కు మార్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాశారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆరోపిం చారు. అధికార పార్టీ వాళ్లు ఇబ్బం దుల్లో పడిన ప్రతిసారీ అసెంబ్లీ నిర్వహించి తప్పుడు ప్రచారం చేస్తు న్నారని విమర్శించారు. అసెంబ్లీలో ఏ చర్చపెట్టినా తాము మాట్లాడేం దుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

**సాగునీటి రంగం అస్తవ్యస్తం: ఏలేటి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో సాగు నీటి రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైం దని బీజేపీఎల్పీ నేత ఏలేటి మహే శ్వర్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్నా కృష్ణా, గోదావరి బేసిన్లపై అసెంబ్లీ లో సమగ్ర చర్చ నిర్వహించలేదని మండిపడ్డారు. మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైం దని.. చెరువులు, కుంటలు పాడైపో యాయని తెలిపారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ యన మీడియాతో మాట్లాడుతూ.. శీతాకాల సమావేశాలను ఎన్ని రోజులు నిర్వహిస్తారనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరా బాద్ నగరం పూర్తిగా ఆగమైపో యిందని.. ఉన్న నగరాన్నే సరిగ్గా నిర్వహించలేని ప్రభుత్వం, 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యా పారానికి తెరలేపుతోందని ధ్వజమె త్తారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభు త్వ వైఫల్యాలను బీజేపీ ఎండగ డుతుందని తెలిపారు.

## వలస కార్మికులకు దుప్పట్లు పంపిణీ



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం సెంటినరీకాలనీలో నివాసం ఉంటున్న వలస కార్మికులకు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు చిలువేరు స్వామి తమ సొంత ఖర్చులతో దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ..జిల్లాలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఉదయం, సాయంత్రం వేళల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని,దీంతో వలస కార్మికులు సరైన వసతులు లేక చలికి తట్టుకోలేక బయటకు రావాలంటేనే భయపడుతున్నారన్నారు.గత నాలుగు సంవత్సరముల నుండి చలికాలం వలస కార్మికులకు 20 నుండి 30 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వెంగళ రాములు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయడంలో ఆనందం ఉంది

## పేదలకు స్వెటర్ల పంపిణీ



వాస్తవం : అందోల్

అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో ఆదివారం పెన్షన్‌దారులు, నిరూపేదలకు హైద్రాబాద్ కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రామ శాస్త్రి సహకారంతో గ్రామ మాజీ సర్పంచ్ రవిశంకర్, యువత నాయకులు తెనుగు రాజన్న ఆధ్వర్యంలో 300 మందికి స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ శాస్త్రి మాట్లాడుతూ పేదలకు సేవచేయాలనే సంకల్పంతో ప్రతియేటా సేవాకార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. పేదలకు సేవ చేయడమే తన ధ్యేయమని, సేవచేయడంలోనే ఆనందం ఉందన్నారు. తమ గ్రామంలో పేదలకు శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని స్వెటర్లను పంపిణీ చేయడానికి ముందుకు రావడం పట్ల మాజీ సర్పంచ్ రవిశంకర్, యువత నాయకుడు తెనుగు రాజన్నలు హర్షం వ్యక్తం చేశారు. మునుముందు గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 300 మంది పెన్షన్ దారులు, మహిళలు, పురుషులకు స్వెటర్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీరప్ప, మాజీ ఎంపిటీసీ వెంకటరెడ్డి, వార్డు సభ్యులు బిక్షపతి, ఇమ్రాన్, శ్రీశైలం, గ్రామ నాయకులు సత్యనారాయణ, శ్యామగౌడ్, అడివయ్య, డా.రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, రాజిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చంద్రయ్య, రవిగౌడ్, లింగం, బుచ్చయ్య, రాజన్న యువసేన నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈడబ్ల్యూఎస్‌కు చట్టబద్ధమైన కమిషన్ ఏర్పాటు చేయాలి

### నేడు జగిత్యాలలో ఓసి నాయకుల సన్నాహక సమావేశం

### ఓసి సామాజిక సంక్షేమ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి



వాస్తవం : జగిత్యాల

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పటిష్టంగా అమలు చేయడానికి గాను జాతీయ స్థాయిలో ఓసి లకు చట్టభద్దమైన కమిషన్ ఏర్పాటు చేయాలనీ ఓసి సామజిక సంక్షేమ సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పద్మ నాయక సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిలేని సాగర్ రావులు కేంద్ర ప్రభుత్వాకి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జగిత్యాలలో కిషన్ రెడ్డి, సాగర్ రావులు మాట్లాడుతూ జనవరి 11న హన్మకొండలోని ఆర్ట్స్, సైన్స్ కాలేజీ గ్రౌండ్‌లో ఈడబ్ల్యూఎస్ పథకాన్ని పక్కధ్బందిగా అమలు చేయడంతో పాటు పాటు ఓసి ల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ రెడ్డి, వెలమ, వైశ్య, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి సామాజిక సంఘాల ఆధ్వర్యంలో "ఓసి ల సింహ గర్జన" పేరిట భారీ బహిరంగ సభ జరుగుతుందని పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు.ఈ బహిరంగ సభను విజయవంతం చేయడానికి సోమవారం ఉదయం 10 గంటలకు జగిత్యా ల జిల్లా కేంద్రం లోని పద్మ నాయక సంక్షేమ సంఘం ఫంక్షన్ హాలులో ఓసి నాయకుల జిల్లా సన్నాహక సమావే శం జరుగుతుందని దీనికి జిల్లా లోని ఓసి నాయకులు, నాయకురాళ్లు హాజరు కావాలని వారు కోరారు.సమా వేశం అనంతరం ఓసిలసింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని కిషన్ రెడ్డి, సాగర్ రావులు తె లిపారు.జగిత్యాల జిల్లా స్థాయి సన్నాహక సమావేశానికి ఓసి సామాజిక సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షులు పోలాడి రామా రావు ముఖ్య అతిథిగాహాజరువుతున్నార ని,జాతీయ నాయకులు పెండ్యాల కేశవరెడ్డితో పాటు జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు కోప్పుర వెంకట్ రెడ్డి, జగిత్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్య క్షులు పుల్లూరి సత్యనారాయణ, జగిత్యాల బ్రాహ్మణ స ంఘం అధ్యక్షులు మోతే ఉమాపతి శర్మ,తదితరుల నా యకులు పాల్గొంటారని వారు తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో మార్పులు వద్దు

### జోగిపేటలో కాంగ్రెస్ భారీ ర్యాలీ



వాస్తవం : అందోల్

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మార్పులకు నిరసనగా జోగిపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్పుల గురించి వారు తీవ్రంగా మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో రైతులకు మేలు కలిగే విధంగా ఉండాలని, కానీ కేంద్ర ప్రభుత్వం చీటికిమాటికి మార్పుల గురించి మాట్లాడం సరికాదని వారు విమర్శించారు. మీకు రైతు కూలీలపై మక్కువ ఉంటే వారికి మేలు చేసే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల ప్రవీణ్ కుమార్, కోరబోయిన నాని, సత్యం, చందర్, దాకూరి శ్రీను, మధు, శేఖర్ ,యాదయ్య, హనుమంతు, మల్లేశం, గజేందర్ గౌడ్ , అశోక్, శరత్ బాబు ,ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన రామకృష్ణపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

### హాజరైన డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథ రెడ్డి





వాస్తవం : రామకృష్ణాపూర్

రామకృష్ణాపూర్ రాజీవ్ చౌక్ లో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు,ఆ తరువాత కేక్ కట్ చేసి ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు మాట్లాడుతూ బ్రిటిష్ వారి పాలనలో ఉన్న భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలని 1885 డిసెంబర్ 25 వ తేదీన ఆనాటి ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పురుడు పోసుకుంది, తోలుత కాంగ్రెస్ పార్టీ మితవాద,అతివాద నాయకుల తో తదుపరి మహాత్మా గాంధీ నాయకత్వంలో భారతదేశానికి స్వాతంత్రంసిద్ధించే వరకు కాంగ్రెస్ పార్టీ అవిశ్రమంగా పోరాడింది. స్వాతంత్ర్య అనంతరం జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత దేశ భవిష్యత్తుకి దిశా నిర్దేశం చేశారు. గత 78 సంవత్సరాల భారతదేశ చరిత్రలో ఎన్నో కీలకమైన చట్టలను, పంచవర్ష ప్రణాళికలను, అభివృద్ధి పనులను చేసుకుంటూ ప్రపంచంలో ఒక కీలకమైన దేశం గా, అగ్రరాజ్యాలకు దీటుగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీ దోహదం చేసింది. ప్రస్తుతము మల్లికార్జున ఖార్గే నాయకత్వంలో అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ గారి దిశ నిర్దేశం లో కాంగ్రెస్ పార్టీ బలంగా పుంజుకుని 2029 పార్లమెంట్ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకు రావడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ టౌన్ కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు పెద్దపల్లిలో పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బూషనవేణ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పార్టీ జెండా ఆవిష్కరించి మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ గౌడ్,మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మస్రత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో కాంగ్రెస్ నాయకులు ప్రాణాలర్పించారని అన్నారు.దేశంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ నాయకత్వంలో సర్పంచ్ ఎన్నికల్లో ఆదరించిన విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, నాయకులు భూతగడ్డ సంపత్,నెత్తెట్ల కుమార్ యాదవ్,తాడూరు శ్రీమాన్,పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్, బండారి సునీల్ గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్,నాంసాని శ్రీనివాస్,తిరుమలేష్, భూపేంద్ర ఫణి, గంగుల రాకేష్,వెంకటేష్, రవి,అమిరిశెట్టి సతీష్, నదీమ్,మసూద్,హకీం, మేడగొని శ్రీనివాస్ గౌడ్, సంతోష్, దేవరకొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.



# బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ అకాల మరణం

వాస్తవం : వలిగొండ

మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుండు కృష్ణ గౌడ్ గుండె పోటుతో శనివారం రాత్రి మృతి చెందారు. గుండు కృష్ణ గౌడ్ నిరంతరం ప్రజల మధ్యలో తిరుగుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం నిరంతరం పోరాటం చేశారు. బీసీల రాజ్యం లక్ష్యంగా అనేక పోరాటాలు చేశారు. సుమారు 7సంవత్సరాల నుండి బహుజన సమాజ్ పార్టీలో అంచెలంచెలుగా పని చేస్తూ బీసీ లకు రాజ్యాధికారం ఎంత అవసరమో తెలియజేస్తూ పార్టీ నిర్మాణం చేయడం జరిగింది. అలాగే సామాజిక కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లారు. ఆయన చేసిన సామాజిక సేవలు మరువలేనివి. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి వందల మందికి కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. ఆయన కంటి ఆపరేషన్లు చేయించడం వల్ల కంటి చూపు పొందిన వారు తన అకాల మరణ వార్త తెలియగానే కన్నీరు మున్నీరు అయ్యారు. పార్టీ శ్రేణులు సైతం కన్నీటి సంద్రంలో మునిగారు. త్వరలో సంతాప సభ నిర్వహించి తాను చేసిన సేవలను గుర్తుచేస్తామన్నారు.అంతిమ యాత్రలో జిల్లా, నియోజకవర్గ,మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్‌ను వేరే ప్రాంతానికి తరలించండి

ప్రజల అనారోగ్యాలకు

కారణమవుతున్న డంపింగ్ యార్డ్

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్, పిడిచెడ్ రోడ్డులో హన్ మాన్ టెంపుల్ దగ్గర ఉన్న డంపింగ్ యార్డు వలన అనంతరావుపల్లి, దాచారం, పిడిచేడ్, బయ్యారం, ర్యాగట్ల పల్లి, సింగాటం గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా మారిందని అలాగే హన్ మాన్ టెంపుల్ కు వచ్చే బక్తులకు డంపింగ్ యార్డు నుండి వచ్చే దుర్వాసన, వ్యర్థాలను కాల్చడం ద్వారా వచ్చే పొగవలన శ్వాసకోస వ్యాధులు వస్తున్నందున వెంటనే డంపింగ్ యార్డును వేరే ప్లేస్ కు తరలించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ... గజ్వేల్ నుండి పిడిచేడ్ రొడ్డులో నల్లవాగు దగ్గర హన్ మాన్ పుణ్యక్షేత్రానికి సమీపాన ఉన్న డంపింగ్ యార్డు నుండి వస్తున్న దుర్వాసన, వ్యర్థాలను కాల్చటంతో వచ్చే పొగవలన శ్వాస కొస వ్యాదులు, తలనొప్పి, కళ్ళ మంటల వ్యాదులతో హన్ మాన్ టెంపుల్ దగ్గరకు వచ్చే భక్తులతో పాటు డంపింగ్ యార్డు పక్కనే ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. డంపింగ్ యార్డు జనావాసాల మధ్యలో కాకుండా నిర్మానుష్యమైన ప్రాంతానికి తరలించి ప్రజల ఆరోగ్యాలను కాపాడలని ప్రభుత్వాన్ని కొరారు. ఒక వైపు ఇప్పటికి పర్టిలైజర్ మందులతో పండించిన పంటలతో రొజు,రొజుకు అనారోగ్యాల పాలవుతున్న ప్రజలకు ములిగేనక్క మిదా తాటికాయ పడ్డచందంగా డంపింగ్ యార్డులోని పొగ ను పిల్చటం వలన మరింత అనారోగ్యాపాలవుతున్నరన్నారు. వెంటనే అధికారులు స్పందించి తక్షణమే దుర్వాసన రాకుండా, పొగ రాకుండా చూడాలి ప్రభుత్వ యంత్రాంగం స్పందించి వెరే ప్రాంతానికి డంపింగ్ యార్డును తరలించాలని కొరుతున్నాం.

# పురాతన రాతి విగ్రహం లభ్యం



## వేణుగోపాలస్వామి ఆలయానికి తరలింపు

వాస్తవం : వేములవాడ

వేములవాడ ప్రధాన రహదారిలో పురాతన బుద్ధుడి, జైన తరహా నమూనాలు ఉన్న రాతి విగ్రహం బయట పడింది. వేణుగోపాలస్వామి ఆలయానికి సమీపంలో రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు కు ఇరువైపులా మురుగు కాలువల నిర్మాణా లు చేపడుతున్నారు.తవ్వకాలు జరుపుతుండగా పురాతన రాతి విగ్రహం బయటపడింది. విగ్రహానికి ఐదు వైపులా బుద్ధుడి, జైన తరహాలో నమూనాలు ఉన్నాయి. విగ్రహాన్ని చూసేందుకు పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. అధికారులు చేరుకొని బయటపడిన రాతి విగ్రహాన్ని పక్కనే ఉన్న వేణుగోపాలస్వామి ఆలయానికి తరలించారు.

# ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృత్రిమ కాళ్ళు చేతులు ఉచిత శిబిరం





## 200 మందికి అమర్చిన కృత్రిమ కాళ్ళు, చేతులు

వాస్తవం : ఆత్మకూర్

ఆలయ ఫౌండేషన్ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఆధ్వర్యంలో భగవాన్ మహావీర్ ట్రస్ట్, హైదరాబాద్ వారి సహకారంతో శని, ఆదివారాలు వరంగల్‌లో కృత్రిమ కాళ్ళు చేతుల శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వారు అనేక మంది వికలాంగులు ఈ శిబిరానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ ట్రస్టు ప్రతినిధి రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ, దూర ప్రాంతాల నుండి వచ్చిన వారిని ఆత్మీయంగా స్వాగతించి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా సక్రమమైన నిర్వహణతో, ప్రతి లబ్ధిదారునికి వ్యక్తిగత శ్రద్ధతో నిపుణుల ద్వారా శరీర కొలతలు తీసుకుని, అదే రోజున ఉచితంగా కృత్రిమ కాళ్ళు అమర్చడం ఈ శిబిరంలోని ముఖ్య విశేషం అని, దీని ద్వారా వారు ఆలస్యం లేకుండా నడకతో పాటు స్వావలంబన వైపు అడుగు వేయగలుగుతున్నారనీ, మానవత్వం, గౌరవం, సేవా భావనకు నిలువెత్తు నిదర్శనమని,ఈ కార్యక్రమం అవసరంలో ఉన్నవారి జీవితాల్లో కొత్త ఆశలను నింపుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ప్రతినిధులు, గుణసాగర్, నాగరాజు, భగవాన్ మహావీర్ సంస్థ ఇంజినీర్స్, టెక్నీషియన్స్, కోటేశ్వర్ రావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దుప్పట్ల పంపిణీ




వాస్తవం : వలిగొండ

హైదరాబాద్ వాస్తవ్యులు లావణ్య-సతీష్ చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో మండలంలోని గురునాథ్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన 30 మందికి ఆదివారం దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జక్క స్వామికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహ, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ గోదాంలో అగ్ని ప్రమాదం



వాస్తవం : రాజేంద్రనగర్

షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్లాస్టిక్ గోదాంలో అగ్ని ప్రమాదం జరిగిన ఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఆదివారం ఉదయం టాటా నగర్ లోని శివానంద్ బ్రదర్స్ ప్లాస్టిక్ గ్రేన్ వర్క్స్ గోదాములో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. మంటలు ప్లాస్టిక్ వస్తువులకు వ్యాపించడంతో దట్టమైన పొగ అలుముకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం. గోదాంలోని సిబ్బంది అప్రమత్తమై బయటికి రావడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు.

# అథ్లెటిక్స్ స్టేట్ మీట్‌లో గోల్డ్ మెడల్ కైవసం



వాస్తవం : కోనరావుపేట

మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన స్టేట్ మీట్‌లో కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన గొట్టె రామచంద్రం గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా క్రీడాకారుడు ట్రిపుల్ జంప్ ఈవెంట్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించినందుకు రామచంద్రంను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్, రాజన్న సిరిసిల్ల జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శేఖర్, జిల్లా క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు అందరు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి ప్రభుత్వ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై నిరసనలు వ్యక్తం చేశారు. కోనరావుపేటమండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ .....దేశ చరిత్రలో ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఐక్యంగా నిలబెట్టిన పార్టీ అని అన్నారు. దేశ స్వతంత్ర పోరాటం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా పేదలు రైతులు కూలీలు అణగారిన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్వతంత్ర పోరాటం నుండి సామాన్యుడికి హక్కులు కల్పించే ప్రతి సందర్భంలో ఈ దేశంలో జరిగే ప్రతి కీలక మలుపులో కాంగ్రెస్ పార్టీ తన ముద్ర వేసిందని పేర్కొన్నారు. అలాగే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పథకాలపై దృష్టి పెట్టకుండా కాంగ్రెస్ ప్రభుత్వాలు అందించిన పథకాల పేర్లను మాత్రమే మార్చడం ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకం వంటి పేదల హక్కులకు సంబంధించిన పథకాలను మార్చడం వాటిని సరిగా అమలు చేయడంపై దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. పేరు మార్పుతో కాదు పని దినాలు పెంచడం వేతనాలు సకాలంలో చెల్లించడం వంటి అంశాలతోనే ప్రజలకు



న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని, సామాజిక న్యాయం సమానత్వం ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ అంకితభావంతో పనిచేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మస్కూరి కాశీరాం, నాయకులు చేపూరి గంగాధర్, గొట్టె రుక్మిణి, బండ నర్సయ్య, అంబటి శేఖర్, దేవరకొండ చారి, రమేష్ రెడ్డి, బొర్రా రవీందర్, సత్యం, సదానందం, కుమ్మరి దేవదాస్, అజీమ్, భగవంతరెడ్డి, గొట్టె రవి ప్రదీప్, దుర్గ నారాయణ, జుర్రిగా వెంకటేశం, కుమ్మరి మనోజ్, కార్తీక్, అనిల్, నాలుక వేణు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన మాదిగ సర్పంచులకు వార్డ్ మెంబర్లు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**గ్రామ స్వరాజ్యంలో మాదిగ బిడ్డలు కీలక పాత్ర పోషించాలి**

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ**

**మాదిగ సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు జాతి గర్వపడేలా అభివృద్ధి చేయాలి**

**రుసేగం భూమయ్య**

వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని ఆదివారం రోజున స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన మాదిగ సామాజికవర్గ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు మరియు వార్డు సభ్యులను గౌరవించుకోవడం మన జాతికి గర్వకారణమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రుసేగం భూమయ్య మాదిగ అన్నారు. ఆదివారం బిచ్కుంద మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భూమయ్య మాదిగ మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యంలో మాదిగ బిడ్డలు కీలక పాత్ర పోషించడం శుభపరిణామమని కొనియాడారు. ప్రతి గ్రామంలో ఉన్న మాదిగ జాతికి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సర్పంచ్ ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ లు మరియు తమ గ్రామాల్లో జాతి గర్వపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇలాగే గెలుపొందిన మాదిగ బిడ్డలను గౌరవించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. పాల్గొన్న ము





ఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఇంచార్జ్ యాదవరావు, మండల అధ్యక్షులు శంకర్, సర్వగల రవీందర్, యూత్ అధ్యక్షులు రవి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. సన్మానం పొందిన వారు. బిచ్కుంద మండలంలోని వివిధ గ్రామ పంచాయితీల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు మాణిక్, పుల్కల్ అశోక్, హసూగల్ అశోక్, పత్లాపూర్ రాములు, సాయిలు మరియు వివిధ గ్రామాల వార్డు నెంబర్లు ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొని నూతన వార్డ్ మెంబర్లకు సర్పంచ్ ల కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సుందిల్ల గ్రామ నూతన పాలక వర్గానికి ఘన సన్మానం



నేటి యువతకు ఆదర్శంగా నూతన పాలక వర్గం గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యం సుందిల్ల గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి

వాస్తవం : గోదావరిఖని ఆర్సీ

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్ జనగామ సదానందం,వార్డు సభ్యుల కు కమాన్ పూర్ సింగిల్ విండో తాజా మాజీ డైరెక్టర్ జనగామ తార రామస్వామి శాలువా తో నూతన పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నన్ను ఆద రించి నామీద నమ్మకంతో గెలిపించినందుకు ప్రతి ఒక్క రికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే సుం దిల్ల గ్రామంలో ఉంటూ ఎల్లవేళలా వారితో మమేకమై ఏ సమస్య వచ్చినా పరిష్కారం కోసం ఎల్లవేళల కృషి చేస్తానని ఆయన అన్నారు.ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ రామస్వామి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



వాస్తవం : కోదాడ

కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా కోదాడ పట్టణ కేంద్రంలోని 22వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారా యణ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ జెం డాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎంతోమంది మేధావులు, మహానుభావుల నాయ కత్వంలో భారత స్వతంత్ర సమరాన్ని నడిపిన పార్టీ కా ంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. భారత జాతీయ కాంగ్రె స్ దినోత్సవం సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు, కోట్లాదిమంది మద్దతుదారులకు అభినందనలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగ వీటి రామారావు, సుందరి వెంకటేశ్వర్లు, తోసం కృష్ణ, బాల్ రెడ్డి, బాబా, పత్తిపాక జనార్దన్, శేఖర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ పార్కింగ్‌లో భక్తులకు, అన్నార్తులకు అన్నదానం



దాతల సహకారంతో 1711వ రోజుగా పేదలకు అన్నదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వాస్తవం : వేములవాడ

మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1711 వ రోజుగా ఆదివారం వేములవా డ రాజన్న ఆలయం పార్కింగ్ లో 150 మంది భక్తుల కు, పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాతలుగా కూతురు పుట్టినరోజు సందర్భంగా అమెరికా వాస్తవ్యులు సునంద- భానుకిశో ర్, వీరి కూతురు చిన్నారి క్రితి, అలాగే వరహాల బ్రహ్మ య్య జ్ఞాపకార్థం వీరి సతీమణి వినోదమ్మ, శాశ్వత దా తలు డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు- స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు నగు బోతు రవీందర్ -జ్యోతి దంపతులు, గణాచారి మరం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకు లు కోడళ్లు ప్రజ్ఞ- శరత్ చంద్ర దంపతులు, శిరీష - సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతు లు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయి కృష్ణ ల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్ర మం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు, ఇతరత్ర కార్యక్రమా లకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూటైనా భోజనం అం దించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యు లను గాని, ఫోన్ 92469 39388 నంబర్ కు సంప్ర దించాలని, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈకార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాత సంతోష్, సగ్గు రాహుల్,పసుల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190




# విధుల్లో మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ పోలీసులు



ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వరరావు

వాస్తవం : గోదావరిఖని ఆర్సీ

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్, గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద జరిగి న రోడ్డు ప్రమాదంలో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తు న్న దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన సమయంలో అక్కడే ఉన్న రామగుండం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ బి. రాజేశ్వరరావు వెంటనే స్పందించి గాయ పడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. అలాగే ప్రమాదానికి కారణమైన కారును, డ్రైవర్ ను గోదావరిఖని వన్ టౌన్ పోలీసులకు అప్పగించా రు. విధుల్లో భాగంగా ట్రాఫిక్ నియంత్రణను సమర్థ వంతంగా నిర్వహిస్తూనే, మానవత్వాన్ని చాటుతూ ఇ న్‌స్పెక్టర్ చూపిన చొరవను స్థానికులు అభినందించా రు.ఈ ఘటనతో ట్రాఫిక్ పోలీసులు ప్రజల భద్రతతో పాటు ప్రాణరక్షణలోనూ ముందుంటారనే నమ్మకం ప్రజల్లో మరింత బలపడిందని వారు పేర్కొన్నారు.

# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలి



వాస్తవం : కోదాడ

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం ఒక అర ఎకరంలో చేయాలని వ్యవసాయ సామాజిక కార్యకర్త , కిసాన్ సేవా రత్న పురస్కారం గ్రహీత డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసా యంపై రైతు చైతన్య యాత్ర కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాగులో అనేక మార్పులు వచ్చాయని దీంతో జబ్బు లతో బాధ పడుతున్నమన్నారు. గత అరవై ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో నేల పూర్తిగా దె బ్బతిన్నదన్నారు. కాబట్టి నేల ఆరోగ్యమే పంట ఆరో గ్యమని, పంట మన ఆరోగ్యం అన్నారు. అనంతరం సహజ సిద్ధ పద్ధతులతో చీడ పీడల నివారణ, భూసా రం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం, రామాపురం గ్రామాల సర్పంచ్ లు దున్న శ్రీనివాస్, భూత్కూరి వెంకటరెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన నాట్య గురు తిరుపతి స్వామి బృందం



వాస్తవం : కోదాడ

శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వాహకుడు నాట్య గురు తిరుపతి స్వామి తన పది మంది విద్యార్థులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు ఈ రికార్డును సాధించారు. రికార్డులు సాధించిన విద్యార్థులు కుసుమ, హరిత, ఆధ్య, రక్షిత, అన్వి, మేఘన, తన్వి,దర్శిక, ద్యుతి, ఉద్విత‌దపిల్లలతో పాటు, తల్లి దండ్రులు తమ పిల్లలు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం గొప్ప విషయమని ఇది కోదాడ పట్టణానికి ఎంతో గర్వకారణమని అన్నారు. పిల్లలకు నృత్యంలో ఇంత అద్భుతంగా శిక్షణ ఇచ్చినందుకు నాట్యగురువు తిరుపతి స్వామికి వారు తమ కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుంచి యథావిధిగా ప్రజావాణి



జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నుంచి యథావిధిగా కొనసాగించనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే




వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ కుమార్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యే కి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ కుమార్, నరాల రాజు, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



వాస్తవం : మంథని

ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పోలీస్ స్టేషన్ సమీపంలోని కాంగ్రెస్ జెండా వద్ద జెండా ఎగరవేసి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న,ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్,సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశిభూషణ్ కాచే,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబ్ట్ల సంతోషిని,వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపీపీ కొండా శంకర్,ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ మాట్లాడుతూ...రాష్ట్ర ఐటీ పరిశ్రమల,శాసనసభ వ్యవరాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీనుబాబ అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నాయకులు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రయాణం కేవలం రాజకీయ చరిత్ర కాదు.అది త్యాగం నుంచి స్వప్నం వరకు,ఉద్యమం నుంచి పరిపాలన వరకు సాగిన భారత ప్రజాస్వామ్య గాథ.నిన్నటి పోరాటం,నేటి ఆలోచన,రేపటి ఆశ.. ఈ మూడింటి మధ్య వంతెనగా కాంగ్రెస్ పార్టీ నిలిచింది.మొన్నటి రోజున జరిగినటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచినటువంటి అభ్యర్థులను భారీ ఎత్తున గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజల కోసం ఎల్లప్పుడు ముందుండి కొట్లాడే పార్టీ అని తెలియజేశారు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదులు వేసింది.యూపీఏ పాలనతోనే సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ%-%2005) పౌరులకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కల్పించింది.విద్యాహక్కు చట్టం (ఆర్టిఇ% -%2009) 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత,తప్పనిసరి విద్యను మౌలిక హక్కుగా మార్చింది.ఆహార భద్రత చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ%-%2013) పేదలకు తక్కువ ధరలకు ఆహార ధాన్యాలు లభించేలా చేసి,కోట్లాది కుటుంబాలకు ఆహార భరోసాను కల్పించింది.అటవీ హక్కుల చట్టం (2006) అడవుల్లో నివసించే గిరిజనులకు భూమిపై,వనరులపై హక్కులు కల్పించింది.భూసేకరణ చట్టం(2013)%-% భూమి సేకరణలో రైతులకు న్యాయమైన పరిహారాన్ని తప్పనిసరి చేసింది.ఇందుకు భిన్నంగా గత 12 ఏళ్ల కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నది.ప్రభుత్వరంగ సంస్థలైన ఎయిర్‌పోర్టులు,పోర్టులు,బొగ్గు గనులు,జాతీయ రహదారులను ప్రైవేటు పరం చేస్తున్నది.ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీ పేరు తొలగించి 'జీ%-%రామ్ జీ' అని పేరును ,ఆ చట్టంలో నిబంధనలు మార్చి,ఆ చట్టాన్ని దాదాపు నిర్వీర్యం చేసింది.రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నది.మరోపక్క రూపాయి మారకం విలువ రోజురోజుకు పడిపోతున్నది.నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి.నోట్ల రద్దు,జీఎస్టీతో ఆర్థిక వ్యవస్థ కుదేలైంది.దేశంలో మతం పేరుతో నిత్య దాడులు పెట్రేగిపోతున్నాయి.గత దశాబ్ద కాలంలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా నిర్మించలేదు.కాంగ్రెస్ హయాంలో ఎన్నో ఐఐటీ,ఐఐఎం వంటి అత్యున్నత విద్యా సంస్థలు మేధో వనరులను సృష్టించి దేశాన్ని విజ్ఞాన ఆధారిత దేశంగా తీర్చిదిద్దాయి.కానీ బీజేపీ హయాంలో ఎన్ని కేంద్రీయ విద్యా సంస్థలు,ఎన్ని విశ్వవిద్యాలయాలు ప్రారంభమయ్యాయో లెక్క చూస్తే నిరాశ కలుగుతుంది. ఇలాంటి పనులు గాలికి వదిలి,రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలను విచ్ఛిన్నం చేసి,ప్రభుత్వాలను కూలగొట్టే పని మీద ఎక్కువ దృష్టి పెట్టారు.ఓట్ చోరీతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పే రోజులు దగ్గరకు వచ్చాయి.మళ్ళీ మా నాయకుడు రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం.అందుకు తెలంగాణ నుంచి బీజం పడింది.రాష్ట్రంలోని ప్రజాపాలన దేశానికే ఆదర్శంగా నడుస్తున్నది.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పుంజుకొని మళ్ళీ కేంద్రంలో అధికారాన్ని చేపట్టి ప్రజల ఆశయాలు,ఆకాంక్షలు నెరవేరుస్తుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు,ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, ?యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకురాలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా వినూత్న ప్రచారం



వాస్తవం : కోదాడ

యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని సూర్యాపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ వినూత్న ప్రచారం చేస్తున్నారు. ఆదివారం అనంతగిరి మండల కేంద్రంలో వ్యవసాయ పొలాల్లో పనిచేస్తున్న మహిళలు, కూలీలతో మైక్ పెట్టుకుని అమ్మలారా, అక్కలారా అంటూ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన పట్ల ఒక కంట కనిపెట్టుకొని ఉండాలన్నారు. ముఖ్యంగా యువత గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా భవిష్యత్తుపై దృష్టి పెట్టి ఉన్నత విద్యలు అభ్యసించి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూనే తాను సమాజాన్ని చైతన్య పరచడానికి తన వంతుగా సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా సెలవు దినాల్లో యువత సక్రమ మార్గంలో నడిచేందుకు మెరుగైన సమాజం నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు.

# శివాజీ యువసేన ఆధ్వర్యంలో సమావేశం

## ఎల్లారెడ్డిపేటలో విగ్రహ స్థాపన, అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నిక



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పోచమ్మ గుడి ముందు.శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన అంశంపై విస్తృతంగా చర్చించి, యూత్ సభ్యులందరి సమ్మతితో ప్లేస్ నిర్ణయానికి సంబంధించిన అభిప్రాయాలను సేకరించారు.ఈ సమావేశంలో శివాజీ యువసేనకు సంబంధించిన కమిటీ ఏర్పాటు చేయగా, అందులో మిర్యాల్కర్ క్రాంతి కుమార్ నీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.అలాగే ఎల్లారెడ్డిపేటలో శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు సంబంధించిన భవిష్యత్ కార్యక్రమాలు, కార్యాచరణ ప్రణాళిక, ప్రజల భాగస్వామ్యం, యూత్ పాత్ర వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈకార్యక్రమంలో శివాజీ యువసేనకు చెందిన అన్ని విభాగాల యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.శివాజీ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే దిశగా శివాజీ యువసేన ఎల్లారెడ్డిపేట ఈ కార్యక్రమాన్ని పూర్తిగా రాజకీయాలకు అతీతంగా, సామాజిక ఐక్యతతో నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

# మన్ కీ బాత్ వీక్షణలో బిజెపి నాయకులు



వాస్తవం : రాజేంద్రనగర్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని అత్తాపూర్ డివిజన్ బిజెపి నాయకులు వీక్షించారు. ఆదివారం డివిజన్ అధ్యక్షుడు సుల్గె వెంకటేష్ సగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొమురయ్య, జైఆనంద్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, భరత్, వేణు, రాకేష్, నిఖిల్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు. దేశాభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి మోడీ తన ఆకాంక్షలను మన్‌కీ బాత్‌లో వివరించారని వారు తెలిపారు.

# ఉత్తర ద్వారా దర్శనం ఎన్నో జన్మల పుణ్యఫలం

## ఏసీపీ నర్సింలు, జడ్జి స్వాతికి భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ఆహ్వానం భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

భద్రాచల దేవస్థాన ముక్కోటి ఏకాదశి ప్రత్యేక ఆహ్వాన పత్రికను ఆదివారంనాడు గజ్వేల్ ఏసీపీ నర్సింలు, జూనియర్ సివిల్ జడ్జి స్వాతి కి అందజేసిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సింలు, జడ్జి స్వాతి గౌడ్ మాట్లాడుతూ... భద్రాచల దేవస్థానం ముక్కోటి ఏకాదశి ఆహ్వాన అందడం మా అదృష్టం అన్నారు. రామకోటి రామరాజు రామభక్తి అమోఘం అని కొనియాడారు. అందరిని దైవ భక్తిలో పాల్గునేలా చేస్తు వారికీ ముక్తి మార్గాన్ని చూపించడం అభినందనీయమన్నారు. ఉత్తర ద్వారం ద్వారా ముక్కోటి దేవతల దర్శనం భాగ్యం పొందడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక



వాస్తవం : చందుర్తి

వేములవాడ పట్టణంలోని గీత నగర్ హై స్కూల్‌లో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ 14 ఇయర్స్ బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలో చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓ జ్యోష్న, కె శరణ్య, ఎల్ రిశివర్ధన్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి జితేందర్, వ్యాయమవిద్యా ఉపాధ్యాయులు జగ అశోక్ తెలిపారు.ఈ పోటీలు ఈ నెల 28, 29 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా నారాయణపేట లో జరుగనున్నాయని,విద్యార్థుల ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్, సర్పంచ్ మరాఠి మల్లిక్, ఉప సర్పంచ్ పూదూరి జీవనరెడ్డి, వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ యువకులు ,క్రీడామణులు అభినందించారు.ఎంపికైన క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు.

# బోరబండలో జరిగిన గ్యార్మీ షరీఫ్ ఉత్సవాల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



వాస్తవం : జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్ లోని ఎస్.ఆర్.టి. నగర్ లో ఎంఐఎం పార్టీ శ్రీనగర్ కాలనీ శాఖ అధ్యక్షుడు షేక్ జాఫర్ ఆధ్వర్యంలో, కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిన గ్యార్వి ఉత్సవాలకు కమిటీ నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా పాల్గొని, అక్కడ జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్. ఈ గ్యార్వి షరీఫ్ ఉత్సవాలలో పాల్గొన్న వారిలో ఖలీం అలీ, ష్యాబ్, ఇమ్రాన్, జహీర్,షఫీ,, ఉమాన్, ఇలియాస్ ఉన్నారు.ఈసందర్భంగా జాఫర్ మాట్లాడుతూ షేక్ అబ్దుల్ ఖాదీర్ జిలాని యొక్క విశ్వాసం, జ్ఞానం, ఆధ్యాత్మిక బోధనలను స్మరించుకోవడం ఈ ఉత్సవాల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మైనారిటీ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు



## ఆర్థిక చేయూత ఫౌండేషన్ చైర్మన్‌గా పోయిల రమేష్ నియామకం

వాస్తవం : జగదేవపూర్

ఆర్థిక చేయూత ఫౌండేషన్ ప్రారంభం అయ్యి నేటికి 5సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆదివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండల కేంద్రంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ నేటికి 100కుటుంబాలకు పైగా ఆర్థిక సహాయం చేశామని రానున్న రోజుల్లో అనేక నిరుపేద కుటుంబాలకు, అనాథలకు ఆర్థిక సహాయం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసుకున్న కమిటీలో ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఫౌండర్ గా దుబ్బాసి రమేశ్, అధ్యక్షులు మర్కుక్ మండలం చేబర్తి గ్రామానికి చెందిన పోయిల రమేశ్, ఉపాధ్యక్షులు మస్కూరి స్వామి, కార్యదర్శి బచ్చలి బాబు, గౌరవ అధ్యక్షులు పొన్నాల కుమార్, గుర్జకుంట రామస్వామి ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆర్థిక చేయూత సభ్యులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మాకు సహకరిస్తున్న ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే కాలంలో ఆర్థిక చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తృత పరుస్తామని తెలిపారు

# రాజన్న ఆలయం విస్తరణ పనులు వేగవంతం చేయాలి


## ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వాస్తవం : వేములవాడ

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ పనులు మరింత వేగవంతంగా చేపట్టాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ఆదివారం సాయంత్రం ఆది శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో రాజన్న ఆలయం విస్తరణ పనులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు కలగకుండా, దర్శన సౌకర్యాలు, మౌలిక వసతులు పకడ్బందీగా కల్పించాలని సూచించారు. ఆలయ విస్తరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సమావేశంలో ఆర్కిటెక్ట్ సూర్యనారాయణ మూర్తి, ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం, స్ట్రక్చరల్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ అండ్ బి, బీఎస్సీ ఎస్సీ అధికారులు రాము, ఇ నరసింహ చారి, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి సపతినాయగం వల్లి నాయకం, ఈఈ దుర్గాప్రసాద్, ఆలయ ఈవో రమాదేవి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ అశోక్ కుమార్, ఆలయ అర్చకులు చంద్రగిరి శరత్, మామిడిపల్లి శరత్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వర్గీయ పిజేఆర్ 18వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించిన సాయినాథ్ యాదవ్



వాస్తవం : జూబ్లీహిల్స్

స్వర్గీయ ప్రజా నేత పి. జనార్దన్ రెడ్డి( పిజెఆర్ ) 18వ వర్ధంతి సందర్భంగా యూసఫ్ గూడా ( డివిజన్ ) నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న పిజెఆర్ విగ్రహం వద్ద వర్ధంతి(18 వ ) వేడుకలను ఘనంగా నిర్వహించారు యూసఫ్ గూడా డివిజన్(జూబ్లీహిల్స్ నియోజకవర్గం) కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి సాయినాథ్ యాదవ్. ఈ కార్యక్రమంలో సాయినాథ్ యాదవ్ ఆహ్వాన మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పిజెఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నవీన్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు సాయినాథ్ యాదవ్. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ అధికారంలో ఉంటూ ప్రజల కోసం సొంత ప్రభుత్వాన్ని నిలదీసిన ధైర్యశాలి పీజేఆర్ అని అన్నారు. సాయినాథ్ యాదవ్ మాట్లాడుతూ మేము ఆహ్వానించగానే పిజెఆర్ వర్ధంతి(18వ) కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చిన వారందరికీ మిఠాయిలు పంచిపెట్టారు సాయినాథ్ యాదవ్ టీం.

# ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కృషి చేయాలి




వాస్తవం : కోదాడ

కోదాడ పట్టణం లోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో ఆదివారం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ వెలిమినేటి సురేష్ గారు, సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ కొమ్ము జోహార్, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ భాస్కర మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ప్రధాన పాత్రను పోషించాలని, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అబ్దుల్ అజీమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలే ఎన్నికల విజయాలకు పునాది అని, కోదాడ నియోజకవర్గంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఉత్తమ్, పద్మావతి రెడ్డి తోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు మహేందర్, మునగాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయి,చిలుకూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ బిఆర్ఎస్ యూత్ యువ నాయకులు కొట్టాల మహేష్



వాస్తవం : జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు విజయపథంలో దూసుకెళ్లిన విషయం తెలిసిందే అందులో భాగంగా వివిధ గ్రామ సర్పంచులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గా పడగట్ల శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగింది.జగదేవపూర్ మండల సర్పంచ్ మరియు ఫోరం అధ్యక్షులైన పడగట్ల శ్రీనివాస్ ను తిగుల్ గ్రామ బిఆర్ఎస్ యూత్ యువ నాయకులు కొట్టాల మహేష్ శాలువాను కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజీ వెంకటపూర్ సర్పంచ్ పరమేష్, కొన్యాల దయాకర్,ఉద్దమర్రి నరేందర్, వలబోజు మహేష్ ఉన్నారు. అలాగే వివిధ గ్రామాల బిఆర్ఎస్ సర్పంచులకు అభినందనలు తెలియజేశారు.

# ముదిరాజు నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మానం



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కాన్వేన్షన్ లో ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముదురాజు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో నూతనంగా గెలుపొందిన ముదురాజు గ్రామపంచాయతీ సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులకు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని నూతన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులను సన్మానించారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులను ఆది శ్రీనివాస్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి అండగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా కార్యవర్గం ప్రతినిధులు, సభ్యులు, నూతన ముదిరాజు సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, కులస్తులు పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు,
పదవీ విరమణ
శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190









# సర్కిల్ కార్యాలయం రాజేంద్రనగర్ లోనే ఉండాలి

## ప్రజల అభీష్టం మేరకు అధికారులు నిర్ణయాలు తీసుకోవాలి

## అప్పారెడ్డిగూడెం మాధవి



**వాస్తవం : రాజేంద్రనగర్**

రాజేంద్రనగర్ సర్కిల్, జోనల్ కార్యాలయాలు రాజేంద్ర నగర్ లోనే ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, వార్డు కమిటీ మాజీ సభ్యురాలు అప్పారెడ్డిగూడెం మాధవి, భవాని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా అప్పారెడ్డిగూడెం మాధవి మా ట్లాడుతూ... నోటిఫికేషన్ లో రాజేంద్రనగర్ లోనే నూతనంగా ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయం, రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఉంటుందని అధికారులు మొదట చెప్పుకొచ్చారన్నారు. రాజేంద్ర నగర్ సర్కిల్ అధికారులు మాత్రం కిస్మత్పూర్ లో గతంలో నిర్మించిన కార్యాలయం విశాలంగా ఉందని భావించి నిర్ణయాన్ని మార్చారన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్, జోనల్ కార్యాలయాల ఏర్పాటు కొరకు శనివారం కిస్మత్పూర్ కార్యాలయంలో అధికారులు సమావేశాలు నిర్వహించారని తెలియజేశారు. మెజారిటీ ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ పేరుతో నియోజకవర్గం, మండలం, రాజేంద్రనగర్ సర్కిల్ కూడా ఉందని పేర్కొన్నారు. రాజేంద్రనగర్ లో అనేక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని సూచించారు. ఇక్కడే రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఉండాలని ప్రజలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు.గతంలోనూ ఈ ప్రాంతానికి అన్యాయమే జరిగిందని గుర్తు చేశారు. రాజేంద్రనగర్ పేరుతో గతంలో మంజూరైన ప్రభు త్వ డిగ్రీ కళాశాలను స్థానిక ప్రజా ప్రతినిధి పట్టుబట్టి శంషాబాద్ లో ఏర్పాటు అయ్యేవిధంగా చేశారన్నారు. నేడు ఆ డిగ్రీ కళాశాల లో విద్యార్థులు చేరక అది ఆశించిన ఫలితాలు ఇవ్వలేకపోతుందని వాపోయారు.డిగ్రీ కళాశాలను శంషాబాద్ కు మార్చి అప్పట్లో రాజేంద్రనగ ర్ వాసులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. రాజేంద్రనగర్ డివిజన్ లో ఉన్న అత్తాపూర్ ఆర్టీఏ కార్యాలయం మణికొండ కు మార్చారని అన్నారు. అంతే కాకుండా రంగారెడ్డి జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ కార్యాలయాన్ని ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని మణికొండకు తరలించారని తెలిపారు. రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గచ్చిబౌలి లో నిర్మిస్తున్నారని అన్నారు. ఆ నిర్మాణం పూర్తయితే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కూడా గచ్చిబౌలి కి వెళ్లిపోతుంది. ఇప్పుడు రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం కిస్మత్ పూర్ కు తరలించి అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారా అని ప్రశ్నించారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో రాజేంద్రనగర్ ప్రాంతానికి తీరని అన్యాయం చేసినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

# నుమాయిష్‌కు సర్వం సిద్ధం

**జనవరి 1 నుంచి నుమాయిష్-2026**

**45రోజుల పాటు ఎగ్జిబిషన్**

**పటిష్టమైన ఏర్పాట్లు**

**నుమాయిష్ హైదరాబాద్ వైభవం**

**ఐటీ, పరిశ్రమల మంత్రి డి. శ్రీధర్‌బాబు**




**వాస్తవం:హైదరాబాద్:**

హైదరాబాద్ నగర ప్రజలు ప్రతి ఏడాది ఎంతో ఉత్సాహంగా ఎదురుచూసే నాంపల్లి ఎగ్జిబిషన్ (నుమాయిష్) 2026 తేదీలు అధికారికంగా ఖరారయ్యాయి. 85వ అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శన-2026కు సంబంధించిన పూర్తి వివరాలను అనౌన్స్ చేశారు.నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శన జనవరి 1, 2026న ప్రారంభమై ఫిబ్రవరి 15, 2026 వరకు మొత్తం 45 రోజుల పాటు కొనసాగనుందని వివరించారు. ప్రారంభోత్సవ వివరాలు.. ఈసారి నుమాయిష్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10:30 గంటల వరకు, శని, ఆదివారాల్లో రాత్రి 11 గంటల వరకు తెరిచి ఉంచనున్నారు. ఈసారి ప్రవేశ టికెట్ ధరను రూ.50గా నిర్ణయించారని మంత్రి తెలిపారు. అదే విధంగా, ఐదేళ్ల లోపు పిల్లలకు ఉచిత ప్రవేశం కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఏడాది నుమాయిష్‌లో మొత్తం 1,050 స్టాళ్లకు అనుమతులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వ్యాపారులు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొననున్నారు. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా పరిశ్రమలు , హస్తకళలు, చేనేత ఉత్పత్తులు.. గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, ఆహార పదార్థాలు, స్వదేశీ ఉత్పత్తులు వంటి వాటిని ప్రజల ముందుకు తీసుకురావడానికి ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా షాపింగ్‌తో పాటు వినోదానికి కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. పిల్లలు, కుటుంబ సభ్యులను ఆకట్టుకునేలా ఆటవిడుపు పరికరాలు, ఫుడ్ కోర్టులు.. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రాష్ట్రాల సంప్రదాయ ఉత్పత్తులు అందుబా టులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కాగా నుమాయిష్‌ను కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర సం స్కృతి, వ్యాపార వైభవాన్ని ప్రతిబింబించే వేడుక అని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, వ్యాపారులను ప్రోత్సహించి ఈ 85వ నుమాయిష్‌ను ఘన విజయంగా మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.